"వన్నెచిన్నెల సిద్దిరాములు గారు—

"జిందాబాద్"

"వన్నె చిన్నెల సిద్దిరాములు గారు"

"జిందాబాద్"

"ప్రజా బంధు సిద్దిరాములు గారు"

"జిందాబాద్— జిందాబాద్"

# సిద్ధిరాములు

"వి.సి.ఎస్.ఆర్ గారు"

"జిందాబాద్— జిందాబాద్"

"సుబ్రహ్మణ్యంగారూ, ఏమిటంటే ఆ గోల?"

"మనవాళ్ళే నండీ!, కేంద్ర, బృందం ఈరోజే గదండి వచ్చేది?!, వాళ్ళు ఏ క్షణాన్నయినా రావచ్చునేమోనని, నేనే ఏర్పాటు చేశాను. బయట జెండా ఉన్నకారు ఏదో చూసుంటారు. నినాదాలు ఇస్తున్నారు"

"సరే కాస్సేపు ఆగోల ఆపమని చెప్పండి, నేనిక్కడ ఫోన్ మాట్లాడుతున్నాను"

ఆ మాటవిన్న సుబ్రహ్మణ్యంగారు రివ్వున బయటకు దూసుకుపోయారు.

"వచ్చే పార్లమెంటు ఎలక్షన్లలో, పార్టీ అభ్యర్థుల విజయావకాశాలు అంచనా వేసేందుకు, అధిష్టాన వర్గం పంపిస్తున్న బృందం, ఈరోజు అక్కడకు రాబోతుందని, ఈ రోజు పేపర్లలో వచ్చింది కదా!... అదంతా అబద్ధం అనీ, నేను దాన్ని ఖండిస్తున్నానని, నా పేరు మీద నువ్వు పేపర్ స్టేట్‌మెంట్ ఇవ్వు!... వింటున్నావా?, నాకు వేరే పని ఉంది. – నువ్వు సాయంత్రం మీటింగ్ ప్లేస్‌కి వచ్చి ఉండు!, నేను కొంచెం ఆలస్యంగా నయినా సరే అట్నుంచి అటే వస్తాను.. ఆ!.... ఉంటాను మరి! అంతా పాజిటివ్‌గా ఉండాలి. తెలిసిందా?!.. పెట్టేయ్!" అని తన పి.ఎ. తో తొందర తొందరగా మాట్లాడేసి ఫోన్ పెట్టేశారాయన.

ఆయనే వన్నెచిన్నెల సిద్ధిరాములుగారంటే.

ఆయనొక ప్రముఖ రాజకీయ నాయకుడు, అంతేకాదు ఆయన ఈ రోజు కోటీశ్వరుడు. అందరూ ఆయన్ని 'ప్రజా బంధు' అని ముద్దుగా పిలుచుకుంటుంటారు. కొందరైతే వి.సి.ఎస్.ఆర్ అని మోడరన్‌గా పిలుస్తారు.

oo oo oo

"ఆ నలమల పోచమ్మ సంగతి ఏమయ్యింది?"

"అది, ఈ నెలాఖరుకి పోచమ్మకి ఏదో ఆపరేషన్ ఉందట. ఇంక ఎలాగూ అక్కడే మన పని ఈజీగా ఫినిష్ చేసుకుందామని, హాస్పిటల్‌కి కూడా మొన్న వెళ్ళి వచ్చాను. అంతా మనకనుకూలంగానే జరుగుతుంది సార్"

"సరే, కేర్‌ఫుల్‌గా ఉండండి, తర్వాత...

బంజారా హిల్స్ డోరతి మేడంది?"

"మొన్న మూడునయ్యింది అదే కదా సార్!"

"మరి, ఈ లిస్ట్‌లో క్లోజ్ చేసుకోడం లేదే?– లెక్కలు సరిగ్గా ఉండటంలేదన్న మాట! సరే... ఆ దవాఖాన ప్రక్కది... అదే ఆ పెద్దప్లాటు 'మెహరున్నీసా' ఇంటి సంగతీ?"

"సార్ అదీ... అది.. మన 'శంకర్' నిన్న రాత్రే కంప్లీట్ చేస్తానన్నాడు సార్... ఎందుకో శంకర్ ఈ రోజు ఇంకా రాలేదు.... నేను కూడా అతని కోసమే ఎదురు చూస్తున్నాను సార్!"

చాలా ఓపిగ్గా 'సిద్దిరాములు' గారు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానాలు చెప్పాడు సమ్మిరెడ్డి.

అప్పటి వరకూ చేత్తో పట్టుకుని చూస్తున్న లిస్ట్ సమ్మిరెడ్డి చేతిలో ఉంచి, ఒక్క ఉదుటున లేచి వెళ్ళిపోయారు సిద్దిరాములుగారు.

oo oo oo

"శంకర్!... సార్.. ఇప్పుడే వెళ్ళారు నీకోసం అడిగారు"

చెప్పాడు సమ్మిరెడ్డి అప్పుడే వచ్చి ఎదురుగా ఉన్న బల్లపై కూర్చుంటూ శంకర్‌తో.

"శంకర్! పని బాగా జరిగిందా? ప్రోబ్లం ఏమీ లేదు కదా?!"

శంకర్ దగ్గర్నుండి సమాధానం ఏమీ రాకపోవడం చూసి కొంచెం కంగారు పడి

"మాట్లాడవేంటి శంకర్! ఏదైనా ప్రాబ్లమా?!"

మౌనంగా తలవంచుకుని కూర్చున్న శంకర్ దగ్గరకి వెళ్ళి సమ్మిరెడ్డి—

"శంకర్ మర్డర్ చేస్తుంటే ఎవరైనా చూశారా? మన ప్లాన్ ఎవరికైనా తెలిసిందా? మాట్లాడవేంటి" అంటూ కోపంగా శంకర్ భుజాలు పట్టుకుని కుదుపుతున్న సమ్మిరెడ్డితో—

"మెహరున్నీసాకి నలుగురు పిల్లలు, నలుగురూ కూతుళ్ళే వాళ్ళంతా ఇంట్లోనే ఉన్నారు.. వాళ్ళది కూలిపోవడానికి సిద్దంగా ఉన్న ఇల్లు"

సమ్మిరెడ్డి ఆశ్చర్యంలోంచి ఇంకా తేరుకోకముందే మళ్ళీ తనే అన్నాడు

"అసలు మీరు నాకు చెప్పిందేమిటి?"

"అరె గట్టిగా మాట్లాడకు... బాస్ వింటారు దానికి ఎంతమంది పిల్లలైతే మనకెందుకూ? కూలిపోయిన ఇల్లయితే మనకెందుకు? మనపని మనం చేస్తున్నందుకు డబ్బు పుచ్చుకుంటున్నాం.. చేస్తున్నాం! అంతే?"

"నాకు అలా కుదర్దు" బల్లగుద్దినట్లు చెప్పాడు శంకర్

"అది కాదు శంకర్" అని ఇంకా చెప్పబోతున్న సమ్మిరెడ్డివేపు తలపైకెత్తి కోపంగా చూసి

"నువ్వేన్ని చెప్పు వింటాను! కానీ నేను చంపిన వాళ్ళ వల్ల వేరొకరు ఏ రకంగానూ ఇబ్బంది పడకూడదు!... ఇలా అని నేను మొదటే చెప్పాను.. దానికి మీరూ సరే అన్నారు. కానీ ఇప్పుడు జరిగిందేమిటి? ఆ ముసల్ది పోతే ఆ ఇల్లు కాస్తా కార్పొరేషన్‌కైపోతుంది పిల్లా పాపా ఎవరు లేరు అలాంటిల్లు మనగ్గనక వస్తే... అని ఇంకా ఏదో చెప్పుకుపోతున్న శంకర్ మాటలకు మధ్యలో అడ్డుతగిలి.

"నాక్కూడా అలానే ఇన్ఫర్మేషనొచ్చింది" అన్నాడు సమ్మిరెడ్డి.

"కానీ అది అబద్ధమని— మర్డర్ అయిన తర్వాత నేను శవాన్ని చూడ్డానికెళ్ళినప్పుడు.. ఆ నలుగురు పిల్లలు తల్లి శవాన్ని కుదిపి కుదిపి గుండెలవిసిపోయేలా ఏడుస్తుంటే... నా మనస్సు నీరైపోయింది"

తెల్లమొహం వేస్కుని, పెద్దపెద్ద కళ్ళతో తనవైపే చూస్తున్న సమ్మిరెడ్డితో...

"సమ్మిరెడ్డీ!... నీ ఇల్లు ఆ ప్రక్కనే కదా!...

నీ ఇంట్లో అద్దెకుండే వాళ్ళు నాకు అంతా చెప్పారు.

ఆ మెహరున్నీసా రక్తం పంచుకుపుట్టిన వాళ్ళేనట ఆ నలుగురు పిల్లలూను!"

అతని గుండెల్లోంచి పెల్లుబుకుతున్న మాటల్ని శ్రద్ధగా వింటూ నిశ్శబ్దంగా ఉన్న సమ్మిరెడ్డితో శంకర్ నీళ్ళు నిండిన ఎర్రటి కళ్ళతో చూస్తూ బిగ్గరగా.

"అయితే ఇంతకు ముందు నేను చేసిన హత్యలన్నీ కూడా ఇంతేనా? ఆ అన్నింటిలోనూ, నాకు తెలియని నిజాలున్నాయా? చెప్పు సమ్మిరెడ్డీ చెప్పు?"


పదునైన మాటల్తో జీరబోయిన గొంతుకతో నిలదీసేసరికి

"శంకర్ బ్రతకడం ఎప్పుడు తెలుసుకుంటావు నువ్వు మన బాస్‌ని చూడు చిన్నతనంలో కాళ్ళులేని వాడిలాగా, కళ్ళు లేని వాడిలాగా పబ్లిక్ రోడ్ల మీద అడుక్కుతినే వాడు. ఇప్పుడు చూడు కోటీశ్వరుడయ్యాడు అంతకు మించి గొప్ప రాజకీయ నాయకుడయ్యాడు"

ఆ మాటలు విన్న శంకర్ కోపంతో ఊగిపోతూ

"అవుతాడు, ఎందుకవ్వడు? సిటీ చుట్టు ప్రక్కల ఉన్న గవర్నమెంటు భూములను అవకాశాలున్నంతవరకూ మింగేశాడు ఓ మాదిరి ఆస్తి పాస్తులున్న ముసలీ ముతకా జనాల లిస్ట్ ఒకటి దగ్గర పెట్టుకుని మాంచి ప్లాన్డ్‌గా ఒక్కొక్కరినీ చంపిస్తున్నాడు. వాళ్ళ ఆస్తులను తను అద్దెకివ్వడమో అమ్ముకోవడమో చేస్తున్నాడు. కోటీశ్వరుడవ్వడా మరి? కోటీశ్వరుడయ్యా





కే కదా రాజకీయ నాయకుడయ్యాడు. ఇదంతా నాకు తెలీదనుకుంటున్నావా?.. సరే వాడెలా చస్తే నాకెందుకు?! ఆ ముసలిదానికి పిల్లలు లేరని అబద్ధం ఎందుకు చెప్పారు?.. అది చెప్పు?.... ముందు!"

ఖంగుతిన్న సమ్మిరెడ్డి ఎంతో సంయమనంగా శంకర్‌కు సమీపంగా వచ్చి చేతులు పట్టుకుని కళ్ళల్లోకి చూస్తూ

"శంకర్ నామాట విని నువ్ కొంచెం నెమ్మదిగా ఉండు అసలే మనుకుంటున్నావు ఇప్పుడు నువ్వన్న మాటలు బాస్ విన్నాడంటే నిన్ను ప్రాణాలతో ఉంచడు తెలుసా?!"

"దవాఖాన ప్రక్కన సార్!"

"అలాగా?!, మెహరున్నీసా ఇంటికి ఎంత దూరం?"

"ప్రక్క ప్రక్కనే సార్" కీచుగొంతుకతో చెప్పాడు. ఇద్దరి మధ్యనా వి.సి.ఎస్.ఆర్‌గారి చేతిలో ఏదో తళుక్కున మెరిసింది. శంకర్ వైపు చూస్తున్న సమ్మిరెడ్డి కళ్ళు పెద్దవిగా గాజుకళ్ళుగా మారిపోతున్నాయి. తన భుజంపైన పడుతున్న సమ్మిరెడ్డిని పొదివి పట్టుకుని కడుపు లోంచి 'సయినైడ్' పూసిన కత్తిని సర్రున బయటకు లాగాడు ప్రజాబంధు వి.సి.ఎస్.ఆర్‌గారు. చిక్కటి రక్తంతో బాటు దబ్బున క్రిందపడ్డాడు సమ్మిరెడ్డి.

**కొమ్మూల వెంకట రత్నరావ్**

"వద్దు! సమ్మిరెడ్డిగారూ! వద్దు!... శంకర్‌కి మీరేమీ చెప్పొద్దు, నేనంతా విన్నాను"

ఇద్దరి ముందుకీ వచ్చి నిలబడ్డ సిద్ధిరాములుగారిని చూసి ఇద్దరికీ ముచ్చెమటలు పట్టాయి.

ఆయన శంకర్ వేపు తిరిగి

"శంకర్ నేను నీ విషయంలో అబద్ధం ఆడాను నన్ను క్షమించు"

"సార్... అదీ!.... అది!..."

"నో! అబద్ధం చెప్పడం అన్నది ఎలా జరిగిందో కూడా నీకు ఇప్పుడు తెలుస్తుంది చూడు"

అంటూ సమ్మిరెడ్డివేపు విసురుగా తిరిగి సౌమ్యంగా

"సమ్మిరెడ్డీ నీ ఇల్లు ఎక్కడ?"

"శంకర్ నీకర్థమైంది కదా?! నేనెవరి వల్ల పొరపాటు పడవలసి వచ్చిందో నీ దగ్గర"

శంకర్ నిశ్చేష్టుడయ్యాడు.

"ఫర్వాలేదు శంకర్! సమ్మిరెడ్డికి కూడా పెళ్ళాం పిల్లలు ఎవరూ లేరు.. ఇలాంటివేమీ నీ మనసులో పెట్టుకోకు నాకు మీటింగ్‌కి టైమయ్యింది! ఇక నుంచి అక్కౌంట్స్ అన్నీ నువ్వే చూసుకోవాలి... ఆ.. అంతా నెగెటివ్‌గా ఉండాలి మరి... వస్తాను" అంటూ వడివడిగా నడిచి వెళ్ళిపోయారు వన్నెచిన్నెల సిద్ధిరాములుగారు.